# పెళ్లికూతురు



అదుగో ఆసంగీతం వినపట్టంలేదూ అండీ– అక్కడే వున్నారు!" అని ఆఖరికి ఆ యింటిని చూపిస్తేరు అక్కడివాళ్లు. ఆ యింటి దగ్గరగా వెళ్ళేను. సంగీతపాఠం విన బడుతూంది. 'సంగీతపాఠం' అని ఎలా చెప్ప గలిగానంటే – ఆ పాఠంలోనూ, గొంతు లోనూ పాటలోనూ, తేడా – కచేరీ చేసే విద్వాంసులకిన్నీ, పాఠాలు చెప్పేవారికిన్నీ వుంటుంది అందుకూ.

కొంచెం లోపలికి తొంగి చూచేసరికి, కర్రనుకట్టిన ఆగదిలో చుట్టూ ఎంతోమంది; ఆడంగులు ముస్తాబయి సభ తీర్చినట్లనిపిం చింది. ఏం జరుగుతుందో అని, కాస్సేపు ఆగి ఒక చిన్న కుర్రాడు యివతలికొస్తే దగ్గ రికి పిలిచి "ఒయ్! మాష్టరు గారు రమ్మంటే పిలువు!" అని అడిగేను.

అది విని యివతల ఎవరో అలా అనుకు తారని కాసుక్కూచున్నట్టు, కాస్త గాత్రం ఆపి వింటున్నారు. ఆ అబ్బాయి మళ్ళీ తిరిగివచ్చి–"ఎవరూ అని అడుగుతున్నా"రని చెప్పేడు.

"మీకోసమే అని, మీవాళ్లే అని చెప్ప రమ్మా" అని వేళాకోళంగా అన్నాను... ఎందుకంటే–అది విని ఆ మేష్టరే యివతలికి రావచ్చు, 'ఓరి నువ్వట్రా!' అని అంటాడని– లోపలివాళ్ళేం అనుకున్నారో ఏమో– కొన్ని మొహాలు తెర తొలగించి తొంగి చూసేయి. వాలకం చూసి అదోలా అయి, చెరగు అడ్డం పెట్టుకుని కిసుక్కుమని నవ్వు కొంటూ మాట పైకి రాకండా–ఏవో సంజ్ఞలు చేసుకొని, ఆ ఆడవాళ్ళందరూ లోపలికి తుర్రుమన్నారు. ఒక నలభై యేళ్ళ న రత్నం తప్పించి. ఇదంతా ఏదో మూకీ చిత్రం చూస్తున్నానా అనిపించింది. అంత లో తెర తోసుకు–ఒక అమ్మాయి యివతలికి వచ్చి, "రండి! రండి! దయచేయండి లోప లికి! మీకోసమే చూస్తున్నాం..." అని పెద్దవారికిమల్లే నన్ను ఆహ్వానించేడు నేను ఆశ్చర్యపోయేట్టు.

నేనస లతనికోసం రాలేదు. అతనెవడో! అంతా కొత్తవాసన వేస్తూంది. నేను విస్తు పోతూ లోపలికి వెళ్ళి "మాష్టరుగారున్నా రాండి!" అన్నాను. నా ధ్యాస నాది.

"ఉన్నారు రండి!" అని కుర్చీలో కూచో బెట్టేడు–అక్కడవున్న ఆమె "వచ్చారా! మీ సంగతే అనుకుంటున్నాం" అని అంది.

నా సంగతి వాళ్ళకెలా తెలుసూ! ఇంతకు వీళ్ళందరూ ఎవరూ? నాక్కావలసిన మాష్టారూ లేడు. వాళ్ళ ఆడవాళ్ళూ కారు వీరు; లేక పోల్చలేకండా యిలా మారిపో యారా? అన్యాయం, వీళ్ళేం పొరబడలేదు కదా! అనుకున్నాను, ఏమో ఆ మేష్టారింకా లోపలే వున్నాడేమో! అన్న ఆశతో.

ఇంతలో ఏదో 'టిఫిను' పట్టుకువచ్చారు. ఆ వెనకే–ఓ ఏభైయేళ్ళ మనిషికూడా వచ్చి, "ఓహో! కులాసాగా?" అని కుశలమడిగేరు.

ఇదేమిటో నన్ను వీళ్ళందరికీ తెలుసు గాని–నాకు వీళ్ళు తెలీదంచెప్పాలం? అను కున్నాను. ఎక్కడా ఏమనడానికీ తుక్కు తిప్పకుండావుంది; వాళ్ళేం మాటాడనివ్వ డంలేదు. ఇందాకటి అబ్బాయి...అక్కడ హార్మనీ పెట్టుకుకూర్చున్నాడు. ఉండబట్టక, శ్రుతివేస్తూ గాలి కొడుతున్నాడు.

ఆ టిఫిను నాముందు పెడుతూ "పుచ్చు కోండి" అన్నాడాయన.

"అబ్బే! ఇప్పుడు ... ఇదేమిటండీ! ... నేను...!" అని మొదటే లంకిస్తే యేమను కుంటారో అని మొహమాటపడుతూ, నా

జన్మలో ఎరగని ఆ గౌరవానికి ఉబ్బి తబ్బిబ్బౌతూ అన్నాను.

"అలా అంటారని తెలుసును! అయినా తీసుకోండి తప్పులేదు" అని బలవంతం చేసేరు... వెనక గుమ్మం అవతల కొన్ని ఆడ వాసనలు విసురుతున్నాయి. ఇంక తప్పదని, తాపీగా ఆ టిఫిను పుచ్చుకున్నాను... తరువాత కాఫీ... కళ్ళ కద్దంగా పెట్టుకున్న గ్లాసు కాఫీ త్రాగి దించగానే ఎదురుగుండా ఇద్దరమ్మాయిలు! మరో ఇద్దరు స్త్రీలు వెనక నుంచి తోయగా స్ప్రింగుల్లా, వెనక్కు తన్నుకుంటూ అతి సిగ్గుతో వచ్చి, ముడుచుకుపోయి కూర్చున్నారు. అందులోనూ ఒక పిల్ల మరీని-రెండోది కొత్త చిన్నది. అంత బొత్తిగా అన్యాయం కాదు-మాసేను కొట్టి చెప్తూ... ఆ పెద్దదానికన్నా చిన్నదే చక్కగా వుందనిపించింది!...

ఒకామె ఆ పెద్దపిల్ల ముఖం పైకెత్తుతూ- "ఈ పిల్లగురించే నాయనా మీ వాళ్ళకి రాస్త... మాపులు అయిపోతే - నిర్ణయాలు చేసుకోవచ్చు!" అని అన్నది.

—ఆ ముక్క విని, నేను గాలిలో తేలిపోయా. సినిమాల్లోలా నోరు వెళ్ళబెట్టి, పలకరించినా పలక్కుండా, అయిపోతానా అని అనుకున్నాను. ఆఖరికి భగవంతుడిలా తీసుకువచ్చేడా! నేను వచ్చిన పనేమిటి? ఎక్కడికి వచ్చిపడ్డాను? ఏం జరుగుతోంది? తెలుసుకోలేకపోతున్నాను; అప్పటికి విషయం మాత్రం అర్థమయింది. ఇక ఏమంటే ఏం ప్రయోజనం? చెప్పుకోవలసిందేదో ముందే చెప్పవలసింది చెపతామంటే, చెప్పనివ్వరు, వినరు, అవకాశం యివ్వరు-యిహ అయిందేదో అయిపోయింది. "ఎప్పటికెయ్యది ప్రస్తుత"మన్నట్టు వూరుకొని, చల్లగా జారుకుంటే శుభముత్తమం... లేదా - యిప్పుడేం చెప్పినా, వాళ్ళకి చిన్నతనం, నాకూ చిన్నతనం-యిందులో నా తప్పేముంది?" అని వూరుకున్నాను.

హార్మణీ అబ్బాయి శ్రుతి కలపడం అయి, ఏదో పలికిస్తున్నాడు-సరిగమలు.

"పాడమ్మా!" అని ఆ ముకుళించిన ముగ్ధని అడిగేరు. ఆపిల్ల పావుఘంట గింజుకుంది... కాని ఫైల్ అయిపోతుందేమోనన్న భయంతో, గొంతెత్తింది.


ఏదో ఆ పెళ్ళికోసరం నామకా— 'మా అమ్మాయికి సంగీతంవచ్చు' అనే నేటి —ఆడపిల్లలకి పెళ్ళికి కావలసే క్వాలిఫికేషను కోసరం, నెలో - పదిరోజులో క్రిందటినుండి నేర్చుకున్నట్టుంది.

కొందరయితే-ఆ నాలుగు రోజుల్లోనూ, ఒకమాస్టర్ని పెట్టి-, ఒక కృతి, ఒక సినిమా పాట, యిలాగ కాని కొకటి - కంఠస్థం చేయించి, ఆవేపాడించి 'సంగీతప్పెట్టే' అని అనిపించేస్తారు. అదివిని ఆ పెళ్ళికొడుకు - 'ఏడుకొండలవాడా' అని భార్యారత్నం, పక్కలో కూచుని పాడుతుందని, యిద్దరూ కలిసి డ్యూయెట్లు పాడుకోవచ్చు. అని మురిసిపోతాడు - తీరా ఆ మెడవచ్చింతర్వాత, పాపాయి పుడితే జోలపాట కూడా తనే పాడుకోవలసి వస్తుంది.

ఇలా నే ననుకుంటో వుండగా-

"అమ్మాయి ఫోర్తుఫారం చదివింది" అన్నారు. యిదో స్టంటు - ఎందుకంటే - సాధారణంగా, ప్రస్తుతం పెళ్ళిళ్ళు జరగాలంటే - ఆడపిల్లలికి కొన్ని క్వాలిఫికేషన్లు కావాలి!

పిల్ల చదువుకోవాలి, అందంగా వుండాలి! సంగీతం రావాలి! షోగ్గా వుండాలి! కూకంతో సహా వంటలు రావాలి!, అనగా- సేరు వంకాయల 'వంకాయ ముద్దకి' ఎన్ని తులాల మిరపకాయలు!



# పిలిచింది...

# దగ్గవద్దు!

జెఫ్‌రాల్
సేవించండి
ఇది తక్షణం
నివారించును






'ZEPHROL'
trade mark brand
జెఫ్‌రాల్ కాఫ్ సిరప్
M&B

నిర్మాతలు మే అండ్ బేకర్ లిమిటెడ్
డిస్ట్రిబ్యూటర్లు మే అండ్ బేకర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి • కలకత్తా • గౌహతి • మద్రాసు • న్యూ ఢిల్లీ



మనోహరమైన
మల్లెపూవుల సువాసన
ఆనందించుటకు
పాల్-తోరా పర్‌ఫ్యూమ్
&
పాల్-తోరా హేరాయిల్
వాడండి.
అన్నిచోట్ల మీకు లభించును.
ది మోహిని ఏజెన్సీస్ పర్‌ఫ్యూమర్స్
జకారియ బిల్డింగ్, మజ్‌జిద్ బందర్ రోడ్,
బొంబాయి 3.
ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో వ్రాయగోరుదురు.


# పెళ్ళికూతురు పిలిచింది

ఉప్మా, ఆవాలు!, పోపూ యిత్యాదులుండాలి! ఎన్ని ఔన్సుల నీరు పొయ్యాలి? ఎన్ని ఘంటలు లేక నిముషాలు ఉడికించాలి? యిలా తూకాలన్నీ కంఠస్థం అయివుండాలి?

యిది యిలా వుండగా - పెళ్లికొడుకుల కోరికలేమంటే - స్కూలు ఫైను సర్టిఫికేటు కలవాడికి, వెయ్యో రెండు వేలో మధ్య-ఆ పైన, బి. ఏ. లోపునయితే - అయిదూ పదివేల మధ్య - బి. ఏ. పైన అయితే, వాళ్ళ యిష్టాయిష్టమీద పదిహేనూ యిరవై వేలకి తక్కువ కాకుండా, కట్నం యిచ్చే స్తోమత కలిగివుండాలి... అసలిదంతా చూస్తూంటే వీళ్ళందరూ కట్నంకోసమే చదువుతున్నారేమో అనిపిస్తూంది ఎంతఎక్కువ చదివితే, అంతలా లాగొచ్చు, అంచేత, 'చదువుకు తగ్గకట్నం' అనే సబ్జెక్టుని కనీసం నాండిటైలుగానైనా పెట్టి-వీళ్ళకి నేర్పిస్తే బాగా పనికివస్తుందని అనుకుంటాను.

యింకో ఆలోచిస్తే ఉద్యోగం చేస్తూన్నవాడికోకలాగ - వుద్యోగం లేనివాడికోకలాగ కట్నం - ఒక్కొక్కప్పుడు, ఆ వుద్యోగం కూడా పిలతండ్రే వేయించుకోవాలి!

ఇహను పెళ్లికొడుకుల తల్లిదండ్రులలో- తను కట్నంతెచ్చి పెళ్లాడింది కాబట్టి ఆ తల్లి కూడా కోడళ్ళదగ్గర పుచ్చుకుంటుంది కూతుళ్ళకి పెళ్ళిళ్లు చెయ్యాలి కాబట్టి, కొడుకులకి కట్నాలు పుచ్చుకుంటాడు తండ్రి తాము కోరినకట్నం యిస్తేచాలు కోడలు ఎలావున్నా సంబంధం లేదు, ఒకవేళ కుమారుడికి, కట్నం పుచ్చుకోకూడదని, అభ్యుదయాభిప్రాయం, వున్నా-ఏవేవో సాకులు చెప్పి వాడినివంచి, పెళ్ళి పెద్దలవుతారు

పెళ్ళికూతుళ్ళ తల్లిదండ్రులయితే - "ఆడపిల్ల కడుపున చెడబుట్టింది" "అది ఒక శత్రువు-అది-డబ్బు ఖర్చుచేయించే ఒకపీడ" అని వాళ్ళ వుద్దేశ్యం - ఎదోలా ఆడపిల్లని వదుల్చుకుంటే చాలని చూస్తారు.-అంతే కాని-అంతల ఆ పెళ్ళికొడుకు కెలాటివాడు? వంశం, గుణం, మర్యాద, వయసు, ఆరోగ్యం-సాంప్రదాయ ఉద్యోగం, ఉనికి, తాహతు, ఆధారం, ఉందో లేదో అక్కర్లేదు.—అవుసరం లేదు-ఏదోవిధంగా పెళ్ళి చేసి అయిందనిపించేసి, అత్తారింటికి పంపించేస్తే చాలు-అదెలా చచ్చినా అక్కర్లేదు ...యీ విధమయిన మనస్తత్వాలు యీ

రోజుల్లో వున్నాయి.

ఇలాంటి ఆలోచనలతో నేను ప్రస్తుతం మరిచిపోయేసరికి, యీ ప్రపంచంలో వున్న వాళ్ళందరికీ ఎలా కనిపించేనో ఏమిటో—

"మీరూమీరూ చూసుకున్నారు కదా! ...ఊఁ...అంటే - ముహూర్తం పెట్టించి, మూడుముళ్ళు వేయించేస్తాం!" అని అన్నారా పెద్ద.

హతోస్మి! అన్యాయం!! ఘోరం!!, పాపం!!!—ఏ పెళ్ళికొడుకు చూద్దామని యీరోజు ప్రోగ్రాం యిచ్చేడో - నేనిక్కడ ఖర్మంకొద్ది యిరుక్కున్నాను—ఎంతమోసం జరిగింది. తనెలా మాటివ్వగలడు?... వచ్చినేమాత్రం? యీ పొరపాటయిందని తెలిస్తే యిస్తారా? అది ద్రోహం కదా? యీ సంగతి చెబితే ఎంత అవమానం? అయినా ఆ వస్తానన్న పెళ్ళికొడుకు ఏం చేత రాలాదో? నాకొచ్చి పడింది? యింగులో నాతప్పమాత్రం ఏముందీ - వాళ్ళు పెళ్ళికొడుకు రాకకోసం నిరీక్షిస్తున్నారు. నాకేదో పనుండి అక్కడికి వెళితే నన్నే పెళ్ళికొడుకు కనుకోవాలా? అయిందేదో అయింది - యికనైనా బయటపడాలి! అని అనుకొని—

"అలాగేనండి! వెళ్ళగానే మావాళ్ళతో చెప్పి ఉత్తరం వ్రాసాను!" అని అన్నాను అచ్చంగా పెళ్ళికొడుకు లాగానే—

"మీ అభిప్రాయం చెబితే అందరం ఆనందిస్తాం" అని అన్నారు. ఏమిటో నానోటంట ఆమాట రాలితే - అంత ఆనందంట—పోని అంతలా అంటూంటే చెబుదాం ...అనుకున్నా...కాని ఏమిటి లాభం? తనెవరు? వారెవరు! ఏమిటి సంబంధం?

అంతా నిశ్శబ్దంగా వింటున్నారు, పెళ్ళికూతురు గుండె ఎడవెడంగా కొట్టుకుంటున్నాయి...కాబోలు ఆ నిముషమే... యిటో అటో తేల్చేసే పుణ్యకాలంలా—

'నాకేమో...బాగానే వుందండి!" అన్నాను సిగ్గుపడుతూ—ఆ సిగ్గు-దానంతటదే నేచురల్ గా వచ్చేసింది ఆశ్చర్యం—

ఆముక్క నానోటంట జన్మించగానే—ఆ అమ్మాయిలు లోపలికి పరుగెత్తేరు.

మరొకటి జాగాలో అక్కడున్నాను కాబట్టి సరి - నిజంగా నన్నే పిలిచి, నేనే ఆవిడంగా వెళ్ళేమాటుంటే—నన్నే 'నీకు నచ్చిందా?" అని అడిగేమాటుంటే - ఆ ... "బావుంది" అని అనివుండే వాడిని—వాడెవడో ఆ పెళ్ళికొడుక్కోసం—వచ్చిన ఆ అమ్మాయి సిగ్గొచ్చి వెళితే వెళ్ళింది గాని యీ పిల్ల కూడా వెనక్కిపోవాలా?

ఇంక వదిలించుకు జారుకుందాం, అనుకుంటూండగా వీధిలో జట్కా ఆగినశబ్దం అయింది—

"ఇదేనండి కామేశ్వరరావు గారియిల్లు!" అని అంటూ జట్కా వీళ్ళ గుమ్మంలోనే ఆపేడు ఆ బండివాడు.

"ఏమిటో!" అని అందరూ అటు తిరిగేరు—

నావయస్సుదే ఒక కుర్రాడు - అతని అప్పచెల్లెలు కాబోలు మరొక ఆమె ఆ జట్కాలోంచి దిగేరు, వీళ్ళకి వాళ్ళెవరో తెలీదు కాబోలు, ఒకళ్ళముఖా లొకరు తెల్లబోయి చూసుకుంటూ మర్యాదకోసం మాత్రం "రండి లోపలికి" అని అన్నారు. వాళ్ళు వచ్చేరు - కూర్చున్నారు -

"బండి లేటు కావడంచాత ఆలస్యం అయిపోయిందండి! ఆ తర్వాత దుర్ముహూర్తం వుందంటే పిల్లనెలా చూస్తాం అని, ఆస్టేషన్లోనే మరో ఘడియ ఆలస్యంచేసి వచ్చేం. మరి రామనుకున్నారు కాబోలు యింతవరకూ చూసి!" అని అన్నది ఆమె కూర్చుంటూ.

ఆ కుర్రాడు ముసిముసి నవ్వునవ్వుతూ మూలమూలల గాలిస్తున్నాడు! కళ్ళతో—

అది విని వాళ్ళందరూ నిలువునా నీరయిపోయి నావేపు అయోమయంగా చూసేరు. నానోట్లో వెలక్కాయ పడింది. నేనేం చెప్పేది. వాళ్ళమొహం ఎలా చూసేదీ—నాగుండె రాక్కుమని ఆగిపోతే బావుండునని అనిపించింది నాదిమాత్రం ఏంతప్పు!... అపద్బాంధవా! యీ అపనిందనుండి, యీ పరాభవంనుండి రక్షించవా! ఏ జవాబు చెప్పి నేను నిర్దోషినని చెప్పుకోనేది? నా నోటంట మాటరాలేదు. అమాయకుడినని నిరూపించుకోడానికి ఋజువులేదు యింక వాళ్ళదృష్టిలో నా అంత మోసకాడూ—దగుల్బాజీ, పోర్ట్వంటి వుంటాడా? అని అనుకుంటున్నాను...వాళ్ళేం చేసినా ఒడిపట్టేసి—

వాళ్ళు కొయ్యబొమ్మల్లా ఏంచేయడానికి తోచక ఒకరికొకరు చూసుకుంటూ విస్తుపోతున్న సందర్భంలో—

"అందరూ వచ్చినట్టున్నారే!" అని అంటూ, నేననుకున్న మేస్టరు నేనెవరికోసమయితే వచ్చానో, ఆ సంగీతం మేస్టరు నా బంధువూ...అయిన పంతులు...అక్కడికి వచ్చేడు. ఆయన రాగానే నాకూ ప్రాణం లేచి వచ్చింది. కొంచమయినా నా గోల చెప్పుకోవచ్చని—

ఆ సమయానికి పంతులు నాకంటికి గజేంద్రుని కడ్డుపడ్డ సుదర్శన చక్రంలా, ద్రౌపదిని గాపాడిన పట్టుచీరలా అవుపించేడు—నన్ను చూస్తూనే "అరె! చంద్రం! నువ్విక్కడున్నావేంట్రా!" అని వింతపోతూ అన్నాడు. అక్కడున్న వాళ్ళందరూ ఒక్క పచ్చిపోయి, ఒక్క ఘడియ మూర్ఛపోయినట్టయి, అది కోపమో ఆశ్చర్యమో, ఏడుపో తెలియక—

"ఇతన్ని మీకు తెలుసా?" అని ఆయన్ని అడిగేరు. నామీద వాళ్ళకి గౌరవం పూర్తిగా పోయినట్టుంది.

"బాగుంది తెలియకపోవడం ఏమిటండీ! వీళ్ళకికూడా ఉత్తరం రాసారా ఏమిటి? పెళ్ళిచూపులకి రమ్మని! నాతో చెప్పలేదే?" అని మాబాబు హాస్యం ఆడతాడు భస్తూంటే.

"ఇతనెవరు? యితనికి మేమేం వుత్తరం రాయలేదే!... పెద్దమ్మాయికోసం, చూసిన


మా చికిత్స పొందినవారిలో ఒకరు యిలా వ్రాస్తున్నారు:—

ఇంగు ఆసక్తిగలవారందరికి,—

'అశోక్ స్కిన్ క్లినిక్' వారు తమ వద్దకు వచ్చిన రోగులవిషయమై చాలా శ్రద్ధాసక్తులుతీసికొని, 'కుష్ఠు మచ్చలకు' ఆధునిక చికిత్స చేయుచున్నారని తెలుపుటకు నేను మిక్కిలి సంతసిస్తున్నాను.

ఈవ్యాధిగ్రస్తులు ఈక్లినిక్ వద్దకువెళ్లిన తప్పక సంతృప్తి చెందగలరనియు, వీరి అద్భుత చికిత్సావిధానముద్వారా లాభము పొంది, అచిర కాలములోనే ఆరోగ్యవంతులు కాగలరనియు నేను నమ్మకంగా చెప్పగలను." రాఘవన్.

వివరములకు రు. 1/- M. O, చేయండి.

ASH K SKI CLINIC

1/200 MintStreet. Madras-1.



గ్రైపెండ్

బిడ్డల ఆరోగ్యాన్ని క్రమపరచును

అన్ని షాపులలోనూ దొరకును

వ్యాపార వివరములకు వ్రాయండి

ఎల్ఫ్రెడ్ పెరీరా ప్రైవేట్ లి.

మద్రాసు-7

57-76



SRI GANESHRAM'S 777 BRAND Maltine

MILKFOOD BEVERAGE

మాల్ టైన్

(క్షీర పానీయము)

వేడినీటిలో కలిపి, త్రాగండి.

పంచదారు, పాలు అనవసరం.

శ్రీ గణేశ్ రాం & కో., మద్రాసు-1.

ప్రతిచోట స్టాకిస్టులు కావలెను.

# ★ పెళ్ళికూతురు పిలిచింది ★

సంబంధం వారికి, మాపులకి రమ్మని వ్రాసేం. యివాళ వస్తామంటూ వాళ్ళు రాయగానే, చూస్తూ కూచున్నాం, యింతలో ఈయన వచ్చేడు—యీతనే ఆ పెళ్ళి కొడుకు, ఒక్కడే వచ్చాడు కాబోలునని రమ్మన్నాం. యింతవరకూ జరగవలసిందంతా జరిగింది... కానీ...తను కాదు—ఏమిటిదంతా అని ఒక్కముక్కయినా అనలేదు చూడండి! ఆ అబ్బాయి! మంచి మర్యాదస్తుని లాగానే వున్నాడు? ఎవరబ్బాయివి బాబూ?" అని అడిగేరు...ఏడవాలో నవ్వాలో తెలియక "అదుగో అసలు వాళ్ళు యిప్పుడు రాగానే తెలిసింది...ఎంత దౌర్జన్యం" అని కూడా అన్నారు.

"ఆఁ ఆఁ! ఆగండి, ఆగండి!! వాడినేం అనకండి! అతను వెధవ్వో కాదు — మొన్న చెప్పనే మా పినత్తగారికొడుకు, చంద్రం. మంచివాడు, బుద్ధిమంతుడూ, మీ రెండో పిల్లకి, ప్రయత్నించండీ అని, వాడే వీడు; వీడినిక్కడ చూసి నాకు చెప్పకుండానే మీరు అతన్ని పెళ్లి చూపులకి పిల్చేసేరు కాబోలు ననుకున్నాను—అయినా చంద్రం! ఘటవాడివే! పిలవకుండానే వచ్చేశావే?" అని అన్నాడు మా బాబు!

నాకు ఎక్కడలేని కోపం వచ్చింది.

"అంతా నీవల్లే వచ్చింది బాబూ! అసలు వీళ్ళెవరో, వీళ్ళింటికి ఎందుకిలా వచ్చేనో! యింతా ఏమిటో యీ గొడవే నాకు తెలీదు—నిన్ననే నాకీవూళ్ళో ఉద్యోగం అయింది; కాని నువ్వున్నావు కదా! వద్దాం. అంటే, నీ ఎడ్రెసు తెలీదు; నానాబాధా పడి, నీపేరు చెప్పి, "ఆ సంగీతం మాష్టరు ఎక్కడుంటాడూ?" అని అడుగుతూ తిరగ్గా తిరగ్గా అదుగో ఆ కిళ్ళీ లకొట్టువాడు చెప్పేడు కదా—

"అదుగో ఆ సంగీతంవినవస్తూంటే అక్కడున్నారు, కలియండి!" అని యీ యిల్లు చూపెట్టేడు.

నిజంగానే యీ యింట్లోంచి సంగీతం వినవస్తూంటే, "యిదే నీయిల్లు కాబోలని వచ్చి చూడగా, యిక్కడ ఎంతోమంది, ఆడవాళ్ళు కూర్చునివున్నారు. మనవాళ్ళెవరూ కానరావడంవాత ఒక కుర్రాడొస్తే 'మాష్టరుగారిని పిలువు!' అని చెప్పేను లోపుని పాడుతూన్న నువ్వు వస్తావని. మరి వాడేం చెప్పేడో ఏమో! వీళ్ళందరూ వచ్చి, నన్ను మొహమాటం పెట్టి, బలవంతంగా కూర్చోబెట్టి టీలు, టిఫిన్లూ, యిచ్చి, పెళ్ళిచూపులంటూ, అంతా గబగబా హడావుడిగా చేసేసేరు, అసలు నేనేం చెబుతామన్నా చెప్పడానికి అవకాశం యివ్వలేదు లోపలికివచ్చి చూస్తే నువ్వుకావు, యిదంతా ఏదో మోసం జరిగివుంటుందని, పొరపాటయి వుంటుందని అనుకున్నాను,

కాని ఏం చేసేది? అంతా చెబుదాం అనుకున్నా ఎక్కడా చెప్పడానికి వీలు కానిచ్చేరు కాదు; అంచేత యిలా అన్నిటికి ఊఁ! అనేసి మర్యాదగా జారుకోడమే ఉత్తమం అని వూరుకున్నాను; యింతలోనే: నా పీకలమీదికి అసలు వాళ్ళు రాడం జరిగింది? యిక నేను చెప్పకున్నా వాళ్లు నమ్మరు కదా ... దేముడులా నువ్వొచ్చేవు కాబట్టి యిదంతా చెప్పకుందికి వీలయింది లేకపోతే, నేను ఉత్తమోసగాడినని, తన్ని తగిలేద్దురు. అయినా యిప్పటికీ నమ్మకం లేదులే" అని అన్నాను. అంత అన్యాయం చేస్తారా అన్న నిబ్బరంతో.

వాళ్లందరూ అది విని పక్కుమని నవ్వేరు.

"బావుంది చాలా బావుంది ఫార్సు!" అని అన్నాడా పెద్ద.

"అవున్రా! వీళ్ళింట్లో పిల్లలికి పాఠాలు నేనే చెబుతున్నా పాట వినిపించి నేను యిక్కడే వున్నానని కలియమని, ఆకిల్లీల కొట్టువాడు చెప్పివుంటాడు. ఇవాళ పనివుండి అదుగో మా అన్నయ్య కొడుకుని పంపేను. పాపం వాడిని నువ్వెపుడూ చూడలేదు! అందుకే పోల్చుకోలేకపోయి వాడు, అని అన్నాడు పంతులు, అక్కడ హార్మణీదగ్గరున్న కుర్రాడు ఏదో రాగం తీస్తున్నవాడిలా నోరు సాగదీసుకు చూపేడు.

"బావుంది. మరేం అనుకోకు నాయనా! యిందులో మా తప్పూవుంది. నువ్వు మాష్టరుగారూ! అని పిలవడంచేత, నేనూ స్కూలు మాష్టర్ని కాబట్టి.....నన్నే అనుకొని, రాబోయే అల్లుడివి నీవే కాబోలని, నిన్ను గుక్కతిప్పుకోకుండా చేసేం. నువ్వు సంగీతం మాష్టరుకోసం వచ్చేవని తెలియకపోడం యింతపని జరిగింది. అయినా పోయిందేం లేదులే. కొంప మునిగిపోలేదు, మీవాళ్ళెక్కడా యివాళో రేపో మా అమ్మాయిని చేసుకోమని వుత్తరం రాద్దామని అనుకుంటూ వున్నాం. అనుకోకుండా నువ్వే వచ్చేసేవు. ఎప్పుడో చూడవలసింది యివాళే చూసేసేవు...మా రెండోపిల్లనికూడ. మావల్లే అసలు తప్పింది. క్షమించు! ఏమీ అనుకోకుమీ." అని నెమ్మదిగా అన్నాడు ఆ పెళ్ళిపెద్ద, కొంపతీసి మావగారవుతాడు కాబోలు—

"అడబోయిన తీర్థం ఎదురయిందంటారు, యిలాగే...అల్లుడుగాడు అడక్కుండానే యింటికొచ్చేడు!" అని అంది. అయితే— అత్తగారవుతూ.

"మరి వేరే పెళ్ళిచూపులంటూ పెట్టుకో నక్కర్లేదు. అయినా అదృష్టవంతులండీ! కామేశ్వరరావుగారూ! మీ కే శ్రమా పడక్కర్లేకండా—అమ్మాయే వెతికి తెచ్చుకొంది మొగుణ్ణి అలా కూర్చోలి, సంబంధాలంటే!" అని బాబు హాస్యం చేశాడు.

"బాగుందండీ పంతులుగారూ! ఏదో అనుకోకుండా అర్థాంతరంగా జరిగిపోయింది. అయినా అబ్బాయిగారి అభిప్రాయమేమిటో! వారి తల్లిదండ్రుల ఉద్దేశ్యం— ఏమీ లేకండా తప్పుగాదా?" అన్నాడాయన సంప్రదాయంకోసం.

"అదంతా తర్వాత చూసుకుందాం. నేనొప్పిస్తాకదా అయినా అడిగిన కట్నం అందిస్తే సరి! శుభం!...అన్నట్టు...మళ్ళీ ప్రారంభించండీ! పెద్దల్లుడుగారు వచ్చేరు... కదా—?" అని అన్నాడు పంతులు. అందరూ నవ్వేరు.

తెరచాటున లేతపాదాలు నాలుగు, సిగ్గుతో వెనక్కి తప్పుకున్నాయి...గాజుల చప్పుళ్లు గలగలా వేయి.

ఇదంతా చూసి ఆ వచ్చిన పెళ్ళివారు అంతకన్నా ఆశ్చర్యపోయినారు. నా కొక్కబోయే తోటల్లుడు నావేపు అదోలా చూశాడు. నేను అతనిదగ్గరగా వెళ్ళి—

"కంగ్రాచ్యులేషన్స్ బ్రదర్! ఏమనుకోకు—పెద్దమ్మాయిని అహఁ! వదినగారిని— నేను మీ తరఫునచూసి సర్టిఫై చేస్తున్నాను యింక నాకోరిక ఏమంటే—యిప్పుడు నీకోసం—ప్రత్యేకంగా ఏర్పాటుచేయబోయే పెళ్ళిచూపుల్లో...చిన్నమ్మాయిని, నా తరఫునచూసి 'సర్టిఫై చెయ్యి'" అని అన్నాను. అని అనగానే అతడు నవ్వి షేక్ హేండ్ చేశాడు. అందరూ పకపక నవ్వుకున్నారు.

"ఇంకేం అబ్బాయిగారు అమ్మాయిని నచ్చినట్టున్నారు! వాళ్ళవాళ్ళకూడా, లాంఛనాలూ, కట్నాలూ, పెట్టుపోతలూ, కోరినట్టు యిస్తామని వుత్తరాలు రాస్తే, రెండు పెళ్ళిళ్ళూ ఒక్కమాటే—"శుభం మంగళాని భవంతు" అని కానివ్వచ్చు. ఆలస్యం దేనికి!" అని అన్నారు అత్తగారు...

అందరూ 'తథాస్తు'! అన్నారు.

అందుకే కల్యాణం వస్తే ఆగదంటారు ★

స్నేహితుడు: 'మిస్టర్. నీకు వచ్చేకొద్దిపాటి జీతంతో మీ ఆవిడ నిర్వహించుకు వస్తోందిటయ్యా.'

గృహస్థు: 'భేషుగ్గా బ్రదర్. నాకూ పిల్లలకు అవసరమైనప్పుడల్లా ఆవిడే పెట్టుబడి పెడుతుంది కూడా.'